కథ

''స్టెల్లా నీళ్ళోసుకుందట!..'' భర్త చేతికి ఉత్తరం అందిస్తూ అంది పార్వతమ్మ.

''ఏ స్టెల్లా?...'' గం రంగా పలికింది విశ్వనాథం గొంతు.

''మన కో...డ...లు ది మన సుమంత్ పెళ్ళామండి...'' తడబడుతూ అంది పార్వతమ్మ.

# నవ జీవన రాగం

''అయితే ఏంటట ఇప్పు ?!'' అంటూ ఆయన ఉత్తరాన్ని ముక్కలు క్కలుగా చింపేస్తుంటే ఏం చెప్పాలో తెలియలే మెకు.

కొడుకుపైన తన భర్తకున్న కోపం ఏమాత్రం తగ్గలేదని గ్రహించింది.

''మనల్ని సీమంతానికి రమ్మని రాశేడండి...'' ''ఎప్పుడో...నాలుగే క్రితం చచ్చిపోయినవాడు. ఇప్పుడు మనల్ని లవటమేంటి...'' కఠినంగా అన్నాడాయన.

ఆ మాటలకు కళ్ళల్లో గిర్రున నీరు తిరిగింది పార్వతమ్మకు.

''ఇంకా మీకు వాడిపై కోపం తగ్గలేదాండి...'' గొంతు పెగల్చుకుని బేలగా ప్రశ్నించింది.

''వాడు చేసిన అప్రాచ్యపు కి వాణ్ణి నిలువునా నరకాల్సింద పార్వతీ...కానీ, నాలోని మానవత్వం అం పని చేయనివ్వలేదు...''

''కాలం గాయాలను మాన్పుతుందంటారు...ఇంత కాలమైనా మీల ఇంకా కాఠిన్యం కరిగిపోలేదా?!''

''పది మందిలో మనల్ని తలవంచుకునేలా చేసిన వాడిపై- కాఠిన్యం కాక కరుణ ఎలా కలుగుతుందంటావ్?..'' కన్నె చేస్తూ ఎదురు ప్రశ్నించాడాయన.

''అందుకు శిక్షగా వాడిని ంటి నుంచే వెళ్ళగొట్టారుగా...'' ఈ మారు నిష్టూరం ధ్వనించింది ఆమె గొంతులో.

''లేదంటే...వాడు చేసిన దరిద్రపు పనికి వాణ్ణి నా ఇంట్లో ఉండనివ్వాల ?... అసలలాంటి పనులు మన వంశంలో ఉన్నా రూ?... వాళ్ళను ఇంట్లో ఉంచుకుంటే ఎంత అ మానం?...ఎంత అప్రతిష్ట?... వాళ్లను గెంటే ను కనుకే మన బంధువులు ఏ శుభాశుభ కార ్యలకైనా మనల్నిప్పటికీ పిలుస్తున్నారు...'' వేశాన్ని అణచుకుంటూ అన్నాడాయన.

''శుభాశుభ కార్యాలకు లుస్తున్నారండి... కానీ మన కష్టసుఖాల్లో ప ు పంచుకుంటున్నారా?...మొన్నటికి మొన్న మీ కంటి ఆపరేషన్‌కు సాయం చేయమని నోరు ప్పి అడిగితే ఎంత మంది సాయపడ్డారండి?... ష్టకాలంలో కన్నెత్తి చూడని ఇంతమంది బంధువర్గం ఉండీ ఏం ప్రయోజనం?...ఇలాంటి వాళ్ల అండ చూసుకునా కన్న కొడుకును దూరం చేసుకుని మనం కష్టాలు అనుభవిస్తున్నది...'' ఇదంతా అనాలనుకుంది కానీ, ఏమీ అనలేక మూగగా కన్నీళ్లు కారుస్తూ కుమిలిపోయింది పార్వతమ్మ.

★★★

''సార్, మీకు రిజిష్టర్ పోస్టు ఉందండి..'' విశ్వనాథంతో అన్నాడు పోస్ట్‌మేన్.

తనకు రిజిష్టర్ పోస్టు పంపేదెవరబ్బా ?... అనుకుంటూ సంతకం చేసి కవరందుకున్నాడు.

కవరు చింపి లోన ఉన్న ఉత్తరాన్ని బయటకు తీశాడు...ఉత్తరంతోపాటు పిన్ చేయబడున్న 'డిమాండ్ డ్రాఫ్ట్'ను చూసి ఆశ్చర్యంతో కనుబొమలు ముడిపడ్డాయి. గబగబా ఉత్తరం చదవటం ప్రారంభించాడు. ''గురుతుల్యులు శ్రీ విశ్వనాథం గారికి నమస్కరించి వ్రాయు ఉత్తరం... నేను మీ ప్రియశిష్యుడు గంగాధరాన్ని! ప్రస్తుతం జిల్లా సబ్-కలెక్టర్‌గా మెదక్‌లో పన్జేస్తున్నాను...ఆనాడు మీరు చెప్పించిన విద్యాబుద్ధుల వల్లే నేనీనాడు గొప్పస్థితికి వెళ్లగలిగాను...నా ఈ ఉన్నత స్థితికి కారకులైన మిమ్మల్ని సమున్నత రీతిన సత్కరించాలని ఈ పదివేల రూపాయల డ్రాఫ్టును పంపుతున్నాను...దీన్ని మీరు-నేను అభిమానంతో సమర్పించే గురుదక్షిణగా భావించి స్వీకరించవలసిందిగా మరీమరీ కోరుతున్నాను...మరొక విషయం! మీ అబ్బాయి సుమంత్ నేనూ మంచి స్నేహితులం! వాడు తండ్రి కాబోతున్నాడని తెలిసి చాలా సంతోషించాను...సీమంతానికి రమ్మని నాకు ఉత్తరం రాశాడు. కనుక ఆ రోజు కార్యక్రమంలో మిమ్మల్ని ప్రత్యక్షంగా కలుసుకుంటాను. అప్పటిదాకా శెలవు...ఎప్పుడూ మీ ఆశీస్సులు కోరే..మీ ప్రియశిష్యుడు...గంగాధరం...''

తన దగ్గర చదువుకున్న వాళ్లలో ఈ పేరుగల వాళ్ళెవరాని చాలాసేపు ఆలోచించాడు -విశ్వనాథం!...ఎందరి ముఖాలనో గుర్తుకు తెచ్చుకుని పోల్చుకోవటానికి ప్రయత్నించాడు కానీ, ఎంతకూ ఎవరూ ఆయన దృష్టిపథంలోకి అనలేదు.

ఎవరో తన శిష్యుల్లో 'కృతజ్ఞుడైన వ్యక్తి' అయి ఉంటాడని తన మనసుకు సర్దిచెప్పుకున్నాడు.

'కన్నకొడుకు తమను గురించి పట్టించుకోకపోయినా, ఎవరో పరాయి వ్యక్తి గుర్తుంచుకుని తమకు సాయపడ్డం' ఆయన మనసుకు ఎంతో ఊరటను కలిగించింది.

అందుకే ఎలాగైనా తన ప్రియశిష్యుడైన గంగాధరాన్ని కలుసుకోవాలని నిర్ణయించుకున్నాడు విశ్వనాథం.

★★★

తన తల్లిదండ్రులు సీమంతానికి వస్తారని ఊహించలేదు- సుమంత్!

వాళ్ళ గుమ్మంలో అడుగుపెడుతుంటే అమితానందంతో ఉప్పొంగిపోయి గబగబ వెళ్ళి విశ్వనాథాన్ని కౌగలించుకున్నాడు.

పార్వతమ్మ అయితే సరేసరి-కోడల్ని చూసి ఎంతో మురిసిపోయింది. ఆప్యాయతగా తలని మిరి గుండెలకు హత్తుకుంది...

ఆ క్షణంలో విశ్వనాథం జంట పొందిన అనుభూతి అంతా ఇంతాకాదు... ఇన్నాళ్ళూ తాము ఏం పోగొట్టుకున్నారో, అది ఎదుట సాక్షాత్కరించేసరికి వారి నోట మాటరాక మూగబోయారు.

ఎప్పుడూ అనుభవంలోకి రాని అనుభూతిని ఈనాడు తాను పొందుతున్నా, అందులోనే తాను మునిగిపోకుండా, వెంటనే ఆ స్థితి నుంచి తేరుకుని విశ్వనాథం గంభీరంగా ఉండటానికి ప్రయత్నించసాగాడు. నిశ్శబ్దంగా అక్కడి వాతావరణాన్ని నిశితంగా పరిశీలించసాగాడు.

కొడుకు -'మతాంతరం' కనుక అందరూ అనుకుంటున్నట్టు అన్నీ మారిపోయి ఉంటుందనుకున్నాడు విశ్వనాథం...కానీ, అలాంటి నిదర్శనాలేం అగుపించలేదాయనకు...ఇంటి బయటి గోడకు -'సుమంత్ -లెక్చరర్' అన్న పేరుతోనే నేమ్‌బోర్డు ఉండటం...కోడలు వైపు వాళ్లు అబ్బాయిని 'సుమంత్' అనే పిలుస్తూ ఉండటంతో...ఎంతో తృప్తిగా అనిపించిందాయనకు...

ఇక పూజ గదిలో...మేరీమాత, క్రీస్తు చిత్రపటాలతో పాటు హిందూదేవతల ఫోటోలు కూడా ఉండటం ఆయనకెంతో ఆనందాన్ని కలిగించింది...

అంతే కాదు- కోడలు పిల్లయితే నుదుటి మీద



కుంకుమ బొట్టుతో ంతగా కళకళలాడు తోందో...

అన్నింటినీ పరిశీలిసు అక్కడి వాళ్లను గమ నించసాగాడు.

కోడలి తరపునుంచే ఎక్కువమంది బంధు వులు వచ్చినట్టున్నారు. ళ్లుకాక చుట్టుప్రక్కల వాళ్ళూ, సుమంత్ మిత్ర ులూ వచ్చారు..

అందరూ అక్కడక డా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఎక్కడైనా గంగాధ ం కనిపిస్తాడోమోనని అటుఇటు పరికించి చు స్తున్నాడు..ఇప్పటిదాకా ఎవరూ తనే గంగాధరః ని విశ్వనాథాన్ని కలవ లేదు...పోనీ, గంగాధర న్న పేరుతో ఎవరైనా స్నేహితులున్నారాని సు ంత్‌ను అడగాలనుకు న్నాడు...కానీ ఎందుకో డగలేకపోయాడు.

'ఇంతకీ ఎవరీ గంగా ధరం?...ఎంతకీ కనిపిం చడేం?'

...తనను ఆటపట్టి చడానికి ఎవరో ఆక తాయి ఇలాంటి పనిచే లేదుకదా?...అయినా డబ్బుతో ఆటలేంటి?...' అంతకంతకూ అస హనం పెరగసాగిందాయనలో...

ఇంతలో స్టెల్లా ఫాదర్ డేవిడ్ విశ్వనాథం దగ్గ రికి వచ్చి-''మీరు...సుమంత్ ఫాదర్ కదూ?...వెరీ గ్లాడ్ టు మీట్ యూ...మీరీ ఫంక్ష న్‌కు వచ్చినందుకు మాకెంతో హ్యాపీగా ఉంది...'' అంటూ విశ్వనాథం చేతిని అందుకుని మెల్లగా నొక్కివదిలాడు.

కోడలి తరపువారు ఇంత మర్యాదస్తులని, ఇంతటి అభిమానాన్ని చూపిస్తారని ఊహించలేదా యన.

''రండి...అలా లాన్‌లోకెళ్ళి కూర్చుని మాట్లాడుకుందాం...'' ఇద్దరూ లాన్‌లోకెళ్లి ఓచోట ఆశీనులయ్యారు.

''మొదట మా డాటర్ చేసిన పనికి నాకూ చాలా కోపమొచ్చింది...కానీ, మనమేం చేయ గలం?...పిల్లల్ని పెంచి పెద్దచేయటం వరకే మన డ్యూటీ! ఆ పై వాళ్ల జీవితాలను వాళ్లే నిర్మించు కుంటున్నపుడు దాన్ని కూలదోసే అధికారం మన కెక్కడిది?...ఇద్దరూ పరస్పరాకర్షణకు లోనై వాళ్ళా డెసిషన్‌కు వచ్చారేమోనని మొదట్లో నేనూ వారిపట్ల చులకనగా ప్రవర్తించసాగాను...కానీ, రోజులు గడిచేకొద్దీ వాళ్లకు ఒకరిపట్ల మరొకరి కున్న ప్రేమాభిమానాలు చూసి చాలా సంతోషిం చాను...అందుకే నాలోని కోపతాపాలన్నీ మరచి పోయి ఓ ఆడపిల్లకు తండ్రిగా నా అండదం డలూ, నా ఆశీస్సులూ వారికి అందజేస్తు న్నాను...మొన్నటికి మొన్న -గుడ్‌ఫ్రైడే రోజున మా స్టెల్లాతో మీ సుమంత్ అదే మా సన్-ఇన్ లాను చర్చిలో చూసినపుడు నేనెంతగా పొంగిపో యానో తెలుసా?...అలాగే హిందూ పండుగల ప్పుడు మా స్టెల్లా పిండి వంటలు చేసి మాకు పంచుతున్నపుడు మనసెంత మధురానుభూతిని పొందుతుందో నే చెప్పలేను...వాళ్ళిద్దరూ ఒకరి నొకరు అర్థం చేసుకుని, ఒక నూతన సంప్రదా

**జిల్లేళ్ళ బాలాజీ**

యాన్ని నెలకొల్పి నవజీవనరాగాన్ని ఆలపిస్తున్నప్పుడు, వాళ్ళను కన్నతల్లితండ్రులుగా వారికి మన చేయూతను మద్దతునూ ఇవ్వడం మన కర్తవ్యం కాదంటారా?...'సర్వమత సమానత్వం'-వారికి ఆదర్శమై, రాబోవు తరాలకు అది మార్గదర్శకమై, సమసమాజ స్థాపనకు వారు కృషి చేస్తుంటే వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం మన పెద్దరికం కాదంటారా...'' అంటూ ఒక ఉత్తుంగతరంగంలా డేవిడ్ చెబుతుంటే- ఇవేమీ తెలియని, ఇంత వ్యవహారం ఆలోచించని విశ్వనాథం తీవ్రంగా ప్రతిస్పందించిన వాడై అమాంతం డేవిడ్‌ను కౌగలించుకున్నాడు.

ఈ తతంగాన్నంతా కొంత దూరం నుంచి గమనిస్తున్న ఓ వ్యక్తి వాళ్ల దగ్గరకు వచ్చాడు.

''ఏవండీ గంగాధరం గారూ, బాగున్నారా?..'' డేవిడ్ నుద్దేశించి పలకరించాడు.

డేవిడ్ చప్పున ఆ వ్యక్తిని వారించబోయాడు కానీ, అప్పటికే ఆలస్యం కావటంతో ఇక చేసేదేం లేక చిర్నవ్వు నవ్వుతూ అన్నాడు-

''అయాం పర్‌ఫెక్ట్లీ ఆల్‌రైట్ .మరి మీరెలా ఉన్నారు...''

అతడి మాటలకు విశ్వనాథానికి కరెంట్‌షాక్ తగిలినట్టయింది...

'అంటే ...ఇప్పటివరకూ ఎవరితో మాట్లాడింది. గంగాధరమా?...మరైతే ఇతడు తన వియ్యంకుడు డేవిడ్ కాడా?!...'

''మీరు...మీరేనా గంగాధరం అంటే...'' ఆతృతగా అడిగాడు విశ్వనాథం.

''కాదు...నేను స్టెల్లా ఫాదర్ డేవిడ్‌ను...'' అదే చిర్నవ్వుతో అన్నాడు డేవిడ్.

''మరైతే ...తను మిమ్మల్ని గంగాధరం అంటున్నాడేంటి?...''

''ఏం? మీకు గంగాధరం ఎవరో తెలుసుకోవాలనుందా?..''

విశ్వనాథాన్ని సూటిగా ప్రశ్నించాడు డేవిడ్.

''ఔను!'' వెంటనే సమాధానమిచ్చాడు విశ్వనాథం.

''ఓకే ! అయితే వినండి, నేనే గంగాధరాన్ని...'' అన్నాడు స్థిరమైన గొంతుతో డేవిడ్.

''అబ్బబ్బ...ఏంటండీ తికమక...నాకేం అర్థం కావటం లేదు...''

''ఇందులో తికమకేం లేదు విశ్వనాథం గారూ...ఓ రోజు మీ అబ్బాయి సుమంత్ నా దగ్గరకొచ్చి -'అంకుల్, మొదటి ప్రసవం కనుక స్టెల్లాకు సీమంతం చేయాలనుకుంటున్నాను. ఈ సమయంలో మా అమ్మానాన్నలు దగ్గరుండి ఆశీర్వదిస్తే ఎంత బావుంటుంది...కానీ, ప్చ్...నాన్నగారు ఇక్కడికి రావటానికి ససేమిరా ఒప్పుకోరు. ఆయన పట్టుదల ఎటువంటిదో నాకు చిన్నప్పటి నుండీ తెలుసు...'' అంటూ ఎంతగానో బాధపడ్డాడు. తల్లిదండ్రులపై అతడికున్న అభిమానాన్ని చూసి సుమంత్ కోరికను ఎలాగైనా తీర్చాలని నిర్ణయించుకున్నాను. మీ అబ్బాయి పెళ్ళయిన కొత్తలో, అప్పటి ఆవేశంలో మీరు కన్నకొడుకును దూరం చేసుకున్నారు. కానీ, చేతికందిన కొడుకును దూరం చేసుకుని మీరెన్ని కష్టాలు పడుతున్నారో ఒకరిద్దరి ద్వారా తెలుసుకున్నాను. మీకెలాగైనా సాయం చేయాలనుకున్నాను...ఈయేడు బట్టల వ్యాపారంలో నాకు బాగానే లాభాలొచ్చాయి. అంత డబ్బు నేనేం చేసుకోను? అందుకని అందులోంచి ఓ పదివేలు మీకు ఉపయోగపడుతుందని డి.డి తీసి పంపాను. ఈ ఫంక్షన్‌లో మిమ్మల్ని కలుసుకుంటానని రాశాను. అలాగైనా మీరిక్కడికి రావాలని ఆశించాను...''అంటూ ముగించాడు డేవిడ్.

''ఇంతకీ మీరు...'' అతనెవరో ఇప్పటికీ అర్థం కాలేదు విశ్వనాథానికి.

ఇంతలో స్టెల్లా అక్కడికి వచ్చింది.

''డాడీ, డిన్నర్ రెడీ...మావయ్యా మీరూ లేవాలి...''అంటూ వాళ్లను తొందరపెట్టింది.

''ఉయ్ ఆర్ ఆల్‌సో రెడీ బేబీ...వెళ్లి అన్నీ సర్దు...నీ వెనుకే వచ్చేస్తాం...'' అంటూ స్టెల్లాను బయలుదేర తీశాడు డేవిడ్.

''ఇప్పుడర్థమైందా నేనెవరినో?..'' అదే చిర్నవ్వుతో అన్నాడు డేవిడ్.

'అంటే -డేవిడే గంగాధరం అన్నమాట! తన ప్రియ శిష్యుడిగా అవతారమెత్తాడన్నమాట...'

అంతవరకూ మౌనంగా ఉన్న మూడో వ్యక్తి గొంతు విప్పాడు.

''మిమ్మల్ని ఇబ్బంది పెట్టినందుకు మీరు మమ్మల్ని క్షమించాలి విశ్వనాథంగారూ...నేను డేవిడ్ ఫ్రెండ్ జేమ్స్‌ను! మీరు ఇక్కడికి వచ్చి, ఇక్కడి పరిస్థితులను అర్థం చేసుకొన్నాక మీలో కలిగిన స్పందన చూసి -ఇక గంగాధరమెవరన్నది దాచిపెట్టలేకపోయాను..మీకు ఖచ్చితంగా గంగాధరమెవరన్నది తెలియాలనుకున్నాను. చెప్పేశాను...ఇక మా గంగాధరం అదే మీ శిష్యుడితో మీ స్నేహం పదికాలాలపాటు పదిలంగా ఉంటుందిగా?...'' ఆసక్తిగా అడిగాడు జేమ్స్.

''తప్పకుండా...'' నిండు మనసుతో అన్నాడు విశ్వనాథం.

''సారీ డేవిడ్, రహస్యాన్ని ఎక్కువ కాలం దాచలేకపోయాను...'' డేవిడ్‌తో అన్నాడు జేమ్స్.

''ఇట్సాల్ రైట్...ఈ రహస్యం ఎప్పుడో ఒకప్పుడు బయటపడాల్సిందేగా..థాంక్ గాడ్, అది ఇంత త్వరగా జరుగుతుందనుకోలేదు...'' జేమ్స్ చెయ్యి నొక్కుతూ చిర్నవ్వుతో అన్నాడు డేవిడ్.

అంతలో-

దూరంగా స్టెల్లా రావటం గమనించి అన్నాడు డేవిడ్.

''లేవండి, లేవండి, బేబీ వచ్చేస్తోంది...ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా మనకు 'చీవాట్ల డిన్నర్' ఇక్కడే వడ్డించేస్తుంది.''...

ముగ్గురూ ఆ జోక్‌కు హాయిగా నవ్వుతూ లోనికి దారితీశారు.

★




